# క్రైం కౌంటర్

webisite:www.crimecounter.in ప్రజా సంక్షేమమే అంతిమ లక్ష్యం తెలుగు దిన పత్రిక

సంపుటి : 02 సంచిక : 115 ప్రకాశం, ఆదివారం 25- 01 - 2026 పేజిలు : 4 వెల. 2 /-



రిపోర్టర్లు కావలెను

క్రైం కౌంటర్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో

- జిల్లా బ్యూరోలు
- జిల్లా ఇన్చార్జీలు
- నియోజక వర్గ ఇన్చార్జీలు

కావలెను.

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

98497 07349


## వనోపాదులు పెంచుకోవాలి -వెలుగు ఏపిఎం సురేష్





క్రైం కౌంటర్ ప్రతినిధి టి నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,ఈ నారి సిఆర్పిలకు శిక్షణస్థానిక మండల వెలుగు కార్యాలయంలో శనివారం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో తెలుగు ఏపీఎం సురేష్ మాట్లాడుతూ మండలంలో ఉన్న 991 గ్రూప్ లకు సంబంధించి వారు తీసుకున్న రుణాలు బ్యాంకులింకేజీ, శ్రీనిధి, సిఐఎఫ్, ఉన్నతి రుణాలు తీసుకొని వాళ్ళ యొక్క జీవనోపాదులు పెంచుకునే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందనీ చెప్పారు. తీసుకున్న రుణాలను తిరిగి సకాలంలో ఎంత చెల్లించింది, ఇంకా ఎంత చెల్లించాలి అనేటువంటిది విధానాలు తెలుసుకునేందుకు ప్రతి నెల సక్రమంగా సమావేశాలు పుస్తకాల నిర్వహణ ఆన్లైన్లో జరిగేటట్టుగా చేయడానికి ప్రభుత్వం కొత్తగా ఈనారి సిఆర్పి వ్యవస్థ తీసుక వచ్చిందని పేర్కొన్నారు.వీరి ద్వారా మన డబ్బులు మన లెక్కలు అనేటువంటి కొత్త యాప్ తీసుకురావడం జరిగింది దీని ద్వారా వాళ్ళకి ఎప్పటికప్పుడు పూర్తి సమాచారం అందిటట్లుగా తెలియజేయడం జరుగుతుందనీ చెప్పారు. దీనివల్ల ఎటువంటి ఆవుతవకలకు పాల్పడకుండా పారదర్శకంగా జరుగుతుంది దీనికి సంబంధించి ఏ విధంగా చేయాలనేటువంటిది ఈ నారి సిఆర్పి లకు మండలంలో శిక్షణ ఇచ్చామని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సీసీలు శ్రీకాంత్ రెడ్డి, పద్మజ, అనిత అకౌంటెంట్ రజిని వివోఏలు ఈనారి సిఆర్పిలు పాల్గొన్నారు

## దోర్నాల వద్ద రోడ్డు ప్రమాదంలో బేస్తవారిపేట టీచర్ మృతి.





క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా....
దోర్నాల వద్ద రోడ్డు ప్రమాదంలో బేస్తవారిపేట టీచర్ మృతి. దోర్నాల మండలం చింతల గ్రామం వద్ద ఈరోజు శనివారం రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ రోడ్డు ప్రమాదంలో బైక్ పై వెళుతున్న ఒక వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు బేస్తవారిపేటకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆంటోనీగా స్థానికులు గుర్తించారు. జరిగిన సంఘటనలో ఉపాధ్యాయుడు ఆంటోనీ అదుపు తప్పి కొండను ఢీ కొన్నాడా, లేక ఏదైనా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టిన ఘటనలో చనిపోయాడా, అనేది ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.....

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఎమ్మెల్యే ఇంటూరీ



క్రైం కౌంటర్ ప్రతినిధి టి. నాగ బ్రహ్మం కందుకూరు రూరల్,వ్యక్తిగత శుభ్రతతో పాటు, చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేలా అలవాటు చేసుకోవాలని ఎం ఎల్ ఏ ఇంటూరినాగేశ్వరరావు సూచించారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ బాలికల హాస్టల్ ను శనివారం ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. హాస్టల్ వంటగది, బాత్ రూములు, వ్యర్థాలు వేరుచేయడం, హాస్టల్ గదులను పరిశీలించారు. పారిశుధ్యంపై విద్యార్థినులకు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. హాస్టల్ పరిసరాలన్నీ ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, బాలికలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని వార్డెన్ కు సూచించారు. ఎమ్మెల్యే బాలికలతో మాట్లాడుతూ నారా లోకేష్ మంత్రిగా బాధ్యతలు చేపట్టాక హాస్టల్స్ రూపురేఖలు మార్చారని చెప్పారు. ఆహారం, పుస్తకాలు, కాస్మోటిక్, ఇతర వస్తువులన్నీ సకాలంలో అందిస్తున్నారని చెప్పారు. తల్లికి వందనం పథకాన్ని కూడా చదువుకునే పిల్లలందరికీ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఉన్న హాస్టల్ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో... త్వరలోనే కొత్త భవనాన్ని నిర్మించబోతున్నట్లు ఆయన వెల్లడించారు. తాత్కాలికంగా నిర్మిస్తున్న భవనాన్ని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. తరచుగా హాస్టల్ ను సందర్శించి, వసతులు గురించి బాలికలను అడిగి తెలుసుకోవాలని స్థానిక నేతలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కే అనూష, మున్సిపల్ డి.ఈ గణపతి, హాస్టల్ వార్డెన్ రమాదేవి,వార్డు అధ్యక్షుడు జయకృష్ణ , పార్టీ నాయకులు జియావుద్దీన్, సయ్యద్ నసీర్, ఫాజిల్, చంటి, మూస, రమేష్, రావి జాలయ్య, చిడిపోతు కోటేశ్వరావు, మాజీ కౌన్సిలర్ రవణమ్మ, మల్లికార్జునరావు, మాల్యాద్రి, బిట్రా శీను, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్రాూాజుఔ×ణజ కార్పొరేషన్ డైరెక్టర్ పోకూరి రాంబాబు, చదలవాడ కొండయ్య, షేక్ రూబీ, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, చుండూరి శ్రీనివాసరావు, షేక్ మున్నా, కల్లూరి శైలజ, పువ్వాడి మౌనిక, షేక్ సలాం, సవిడిబోయిన వెంకట కృష్ణ, ఖాదర్ బాషా, ఖాదర్ వలీ, షేక్ ఫిరోజ్, ముచ్చు వేణు, వలేటి వెంకటేశ్వర్లు, గుమ్మా శివ, భవనాసి వెంకటేశ్వర్లు, కొత్తూరు వెంకట సుధాకర్, మురారిశెట్టి వెంకట సుధీర్, అత్తింటి శివకృష్ణ, నల్లూరి సూర్యనారాయణ, మచ్చ మనోహర్ మరియు సచివాలయ సిబ్బంది ఇతర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర

ప్రమాణస్వీకారం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



ఒంగోలు క్రైశీకౌంటర్ ప్రతినిధి,ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర ప్రమాణ స్వీకార కార్యక్రమం శుక్రవారం రాత్రి ఒంగోలులో జరిగింది. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరై సుచిత్ర కు శుభాకాంక్షలను తెలియజేశారు. గ్రంథాలయాల అభివృద్ధికి పాడుపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి సీనియర్ నాయకులు నార్నే రోశయ్య, గొర్రెపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణీకుల భద్రతకు ముఖ్య ఉద్దేశము..ఎం ఎల్ ఏ ఇంటూరి

క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు, ఆర్టీసీ బస్టాండ్ లో కొత్తగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం ఉదయం ప్రారంభించారు. పట్టణ టిడిపి మాజీ అధ్యక్షుడు పిడికిటి వెంకటేశ్వర్లు 12 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆర్టిసి డిపో మేనేజర్ రాపూరి శ్రీనివాసులు అధ్యక్షత వహించారు.ఎమ్మెల్యే ఆయన్ను శాలువ కప్పి అభినందించారు. అంతకుముందు బస్టాండ్ కు విచ్చేసిన ఆయన కు డిపో అధికారులు, కార్మిక సంఘాల నేతలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో అనేక సేవా కార్యక్రమాలకు దాతలు చేయూత అందించడం మంచి విషయమన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల డిపోలో దొంగతనాలు తగ్గుముఖం పడతాయన్నారు. శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలు ఉచితంగా బస్సులలోప్రయాణిస్తున్నారని, ఈ పథకం ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చి పెట్టిందని అన్నారు. ఈ పథకం అమలులో భాగంగా అనేక గ్రామాలకు బస్సు సర్వీసులు పొడిగించాల్సిన అవసరం ఉందన్నారు. తన మిత్రుడు, ఆర్టీసీ మంత్రి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో కొత్త బస్సులు తీసుకురావడంతో పాటు డిపోలో అన్ని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. డిపో అధికారులు ప్రయాణికులకు చక్కటి సేవలు అందిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ట్రాఫిక్ సిఐ ప్రసాదు,పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ



కార్పొరేషన్ డైరెక్టర్ చిలకపాటి మధుబాబు, రాష్ట్ర ఏపీ ఈడబ్ల్యుఐడీసీడైరెక్టర్ పోకూరి రాంబాబు, చదలవాడ కొండయ్య, బెజవాడ ప్రసాద్, పువ్వాడి మౌనిక, కూనం నరేంద్ర, షేక్ రూబీ, షేక్ రఫీ, షేక్ మున్నా, షేక్ సలాం, గుమ్మ శివ, భవనాసి వెంకటేశ్వర్లు, సవిడిబోయిన వెంకటకృష్ణ, చుండూరి శ్రీనివాసరావు, మేడ మల్లికార్జున, కొత్తూరు సుధాకర్ ,వెంకట సుధీర్, మచ్చ మనోహర్, నల్లూరి సూర్యనారాయణ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు



క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపురం జిల్లా. మార్కాపురం పట్టణంలో రథసప్తమి సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ముందస్తు సూచనలు ఇచ్చిన మార్కాపురం జిల్లా ఇన్చార్జి ఎస్పీ హర్షవర్ధన్ రాజు.....

## స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**టు సెక్టార్ సిడిపిఓ సూచనల మేరకు మండలంలోని కేజీబీవీ స్కూల్ లో సూపర్వైజర్ సునీత అధ్యక్షతన జాతీయ బాలిక దినోత్సవం కార్యక్రమము శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంఈఓ ఏ మల్లికార్జున హాజరయ్యారు ఎంఈఓ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జాతీయ బాలిక దినోత్సవంనిర్వహించుకుంటున్నామని తెలిపారు .బాలికల యొక్క హక్కులను గురించి విద్య గురించి అవగాహన కల్పించారు. సూపర్వైజర్ సునీత మాట్లాడుతూ బాలికల సంరక్షణ ఆరోగ్యం బాల్య వివాహాలు గురించి అవగాహన కల్పించారు తదుపరి ప్రిన్సిపల్ వి అరుణ కుమారి మాట్లాడుతూ బాలికల సామాజిక ఎదుగుదల గురించి తెలియజేశారు.స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శానిటేషన్ గురించి అవగాహన కల్పించి తదుపరి చిన్నారుల చేత ప్రతిజ్ఞ చేయించడం ప్లకార్ట్స్ తో నినాదాలను చేయించారు.ఈ కార్యక్ర, సూపర్వైజర్ మేడం స్కూల్ టీచర్స్ ప్రిన్సిపల్ వి అరుణ కుమారి అంగన్వాడి వర్కర్స్ ఏ అరుణ కృష్ణకుమారి సుజాత బాలికలు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రతను పాటించాలి..

### ఎమ్మెల్యే ఇంటూరినాగేశ్వరరావు




**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి,**స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమము మండలం లోని పోకూరులో శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎం ఎల్ ఏ ఇంటూరి.నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రతనుపాటించాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే వ్యాధులు రాకుండా ఉండడంతో పాటు ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వై . శంకరరావు, డిప్యూటీ ఎంపీడీవో నారాయణ రావు, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు చింతలపూడిరవీంద్ర, సూపర్వైజర్ రుబీనా, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

---

**క్రైమ్ కౌంటర్ న్యూస్...** మార్కాపురం జిల్లా... బెస్తవారిపేట మండలం గలిజేరు గుల్ల గ్రామం, అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ తిరుములనా థస్వామి ఊరేగింపు. గలిజేరుగుళ్ల గ్రామంలో ఈరోజు శనివారం శ్రీ లక్ష్మీ తిరుములనాథ స్వామి యొక్క తిరునాల కార్యక్రమం అంగరకంగా వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమం లో భక్తులు వేలాదిగా తరలివచ్చి ఆ స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. అలాగే తిరునాల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది, శ్రీరామస్వామి భజన బృందం, గలిజేరుగుళ్ల వారిచే భజన కార్యక్రమము మరియు సాయంత్రం లక్ష్మీ తిరుమలనాథ స్వామి యొక్క పార్వేట కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. గ్రామస్తులు వచ్చిన భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.....







## పేదవారికి భోజన వసతి కల్పించడం ఆనందదాయకం... డాక్టర్ పి మల్లికార్జున రెడ్డి






**పామూరు, జనవరి 24, క్రైం కౌంటర్** పేదవారికి భోజన వసతి కల్పించడం ఆనందదాయకమని పామూరు పట్టణంలోని మల్లికార్జున రెడ్డి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ పి మల్లికార్జున రెడ్డి అన్నారు. శనివారం పామూరు పోలీస్ స్టేషన్ దగ్గర పామూరు రమణమ్మ మెమోరియల్ ఆధ్వర్యంలో యువసముద్రం సహకారం తో ప్రతి శనివారం ప్రతి మధ్యాహ్నం పేదలకు భోజన సదుపాయంకల్పిస్తున్నాము పేదవారికి ఉచిత భోజన వసతి కల్పించారు. ట్రస్ట్ సభ్యులు స్వయంగా భోజనం పంపిణీ చేస్తూ, ప్రేమ-పరమార్ధంతో ఆదుకోవాలనే సంకల్పాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున రెడ్డి మల్టీ స్పెషలిటీ హాస్పిటల్స్ డైరెక్టర్ పి మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ, "పేదవారికి ఆహారం సమకూర్చడం చాలా ఆనందం అనిపిస్తోంది. మానవసేవే మాధవసేవ అన్న భావనతో మనం చేసిన చిన్న సహాయం కూడా ఎన్నోకుటుంబాల్లో ఆశ నింపగలదు. ఈ ప్రయత్నం నిరంతరంగా కొనసాగుతూ మరెందరికో ఉపశమనం కలిగించాలని కోరుకుంటున్నాం" ఈ ట్రస్ట్ ని 15 ను సంవత్సరాలనుండి కొనసాగిస్తున్నాము అలాగే మేము ఉన్నంతకాలం నరసింహస్వామి కృప తో .ప్రతి పేద వానికి ఆహారం అందిం చాలని కోరిచున్నాను ఈ సేవల తో ఆనందం వ్యక్తం చేస్తున్న స్థానికులు. స్థానికులు ట్రస్ట్ చర్యను ప్రశంసిస్తూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని నిలబెడతాయని తెలిపారు.సభ్యులు ఈ సందర్భంగా భవిష్యత్తులోనూ పేదలకు భోజన వసతి, వైద్య సహాయం, విద్యారంగంలోనూ సాయము అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు

# మార్కాపురం జిల్లా అభివృద్ధిపై నిర్లక్ష్యం

### భోగాపురం ఎయిర్?పోర్ట్ క్రెడిట్ రాజకీయాలే...

### చంద్రబాబు సర్కారుపై కదిరి బాబురావు తీవ్ర విమర్శలు



**కనిగిరి/పామూరు, జనవరి 24, క్రైం కౌంటర్** మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయడం కంటే ఆ జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేయడమే ముఖ్యమని వైఎస్సార్?సీపీ పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ పరిశీలకులు, కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. శనివారం కనిగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతంలోని గిద్దలూరు, మార్కాపురం, ఎర్రగొండపాలెం, కనిగిరి నియోజకవర్గాలతో ఏర్పాటు చేసిన మార్కాపురం జిల్లా ఇప్పటికీ వెనుకబడిన స్థితిలోనే ఉందని చెప్పారు. గతంలో ప్రకాశం జిల్లాకు జరిగినట్లే, తగిన అభివృద్ధి చర్యలు చేపట్టకపోతే మార్కాపురం జిల్లా కూడా అదే పరిస్థితిని ఎదుర్కొనే ప్రమాదం ఉందని హెచ్చరించారు.మార్కాపురం జిల్లా మెట్టప్రాంతమని, వర్షాధారిత వ్యవసాయంపై రైతులు ఆధారపడుతున్నారని తెలిపారు. తాగునీరు, సాగునీటి సౌకర్యాల కల్పనలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. జిల్లా అభివృద్ధికి కీలకమైన వెలిగొండ ప్రాజెక్టును యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

భోగాపురం ఎయిర్?పోర్ట్ నిర్మాణ పనులు 16 నెలల్లో పూర్తి చేయడం సాధ్యమా అని ప్రశ్నించిన కదిరి బాబురావు, ఆ ప్రాజెక్టుకు సంబంధించిన కీలక పనులు వైఎస్సార్?సీపీ ప్రభుత్వ హయాంలోనే జరిగాయని పేర్కొన్నారు. అప్పట్లో వైఎస్సార్?సీపీ ప్రభుత్వంపై దుష్ప్రచారం చేసిన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పుడు ఆ ప్రాజెక్ట్?కు క్రెడిట్ తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. మహిళలకు ఆర్థిక సాయం, నిరుద్యోగ భృతి, ఫీజు రీయింబర్స్?మెంట్ వంటి పథకాలు ఇప్పటికీ అమలుకాలేదన్నారు. అమరావతిలో భూసేకరణ జరుగుతున్న నేపథ్యంలో భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం స్పష్టమైన భరోసా ఇవ్వాలని కోరారు.ఇంకా మిగిలిన కాలంలో అయినా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కదిరి బాబురావు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ షేక్ ఫయాజ్, కదిరి రమణయ్య, బొట్టు శ్రీను,మార్తల రామురెడ్డి, ముత్యల ప్రతాప్, షేక్ షరీఫ్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాలలో నేషనల్ గర్ల్ చైల్డ్ డే ఘనంగా నిర్వహణ






**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు:**ప్రకాశం ఇంజినీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి), కందుకూరులో నేషనల్ గర్ల్ చైల్డ్ డే వేడుకలను వుమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం కళాశాల ఈ-క్లాస్ రూమ్?లో శనివారంజరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోర్రపాటి అనుష, కందుకూరు మున్సిపాలిటీ కమిషనర్ మరియు కళాశాల కరస్పాండెంట్ కంచర్ల విజయ్ శ్రీనివాస్ సతీమణి కంచర్ల ఇంద్రా దేవి హాజరయ్యారు. మున్సిపల్ కమిషనర్ అనూష మాట్లాడుతూ,"ఆడ శిశువు జననాన్ని ఆనందంగా స్వాగతించే సమాజమే నిజమైన అభివృద్ధి చెందిన సమాజం" అని పేర్కొన్నారు. ఆడపిల్లల విద్య, భద్రత, సమాన అవకాశాలు ప్రతి కుటుంబం సమాజం బాధ్యత అని తెలిపారు. బాలికలపై జరిగే వేధింపులు, వివక్షను తగ్గించేందుకు చట్టాలు ఉన్నప్పటికీ, మన మనసుల్లో మార్పు రావాలని ఆమె స్పష్టం చేశారు. ధైర్యం, ఆత్మవిశ్వాసంతో అమ్మాయిలు ఏ రంగంలోనైనా అగ్రస్థానంలో నిలవగలరని ఆమె విద్యార్థినులనుప్రోత్సహించారు. కంచర్ల ఇంద్రాదేవి మాట్లాడుతూ, "ప్రోత్సాహక వాతావరణం, నైతిక విలువలు, భద్రత కలిగిన విద్యా వాతావరణం ఉంటే అమ్మాయిల ప్రతిభ వికసిస్తుంది" అని అన్నారు. కుటుంబం, విద్యాసంస్థలు కలిసి బాలికల భవిష్యత్తును బలోపేతం చేయాలని, మహిళలపై వేధింపుల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని సూచించారు. లేడీ ఫ్యాకల్టీ విద్యార్థినులకు విద్యాబోధనతో పాటు వ్యక్తిత్వ వికాసానికి మార్గదర్శకులుగా ఉన్నారని అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల తరఫున కంచర్ల ఇంద్రాదేవి, డా. కె. పావని లేడీ ఫ్యాకల్టీ సభ్యులు కలిసి ముఖ్య అతిథి కోర్రపాటి అనుషను సత్కరించారు.ఈ కార్యక్రమాన్ని వుమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఇన్?చార్జి, ఎంబీఏ విభాగాధిపతి డా. కె. పావని ఆధ్వర్యంలో నిర్వహించారు. కళాశాల లేడీ ఫ్యాకల్టీ సభ్యులు, బి.టెక్ విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టీడీపీ కార్యాలయంలో 105 అడుగుల ఎత్తులో జాతీయ జెండా

**క్రైం కౌంటర్ న్యూస్,**అమరావతి, జనవరి 24: గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జనవరి 26న టీడీపీ కేంద్ర కార్యాలయంలో 105 అడుగుల ఎత్తులో జాతీయ జెండాను ఎగురవేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 20 అడుగుల ఎత్తు, 30 అడుగుల వెడల్పుతో జాతీయ జెండాను ప్రత్యేకంగా ముంబై నుంచి తెప్పించారు. దాని పక్కనే 102 అడుగుల ఎత్తులో పార్టీ జెండాను కూడా ఏర్పాటు చేశారు. ఈ జెండాలను ఎగురవేసే సమయంలో ఎలాంటి అవాంతరాలు రాకుండా ఉండేందుకు ఆటోమేటిక్? మూవింగ్? టెక్నాలజీని వినియోగిస్తున్నారు. దీనిని శనివారం ప్రయోగాత్మకంగా పరిశీలించారు.



# దేవస్థాన భూమి ఆక్రమణదారులపై కఠిన చర్యలు -ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



పామూరు, జనవరి 24, క్రైం కౌంటర్ పామూరు-నెల్లూరు హైవేలో ఉన్న భుజంగేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన సర్వే నెం.439/5 లోని 1.97 ఎకరాల భూమిని తూర్పు కట్టకిందపల్లికి చెందిన నరసింహులు అనే వ్యక్తి అక్రమంగా పెన్సింగ్ వేసి ఆక్రమించుకోవడంపై అధికారులు స్పందించారు. ఈ విషయంపై శనివారం సాక్షి దినపత్రికలో వచ్చిన కథనానికి స్థానిక శాసనసభ్యులు, ప్రకాశం జిల్లా టి.డి.పి అధ్యక్షులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి మరియు తహశీల్దార్ తీవ్రంగా స్పందించారు. దేవస్థాన భూమిని ఆక్రమించడమే కాకుండా, తన అక్రమ పెన్సింగ్?కు శాసనసభ్యుల ఫోటోను వాడుకుంటూ పేరు దుర్వినియోగం చేస్తున్న వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు స్థానిక ఎస్.ఐ ని కలిసి ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన అధికారులు అక్రమ పెన్సింగ్?ను, అక్కడ పెట్టిన ఎమ్మెల్యే ఫోటోను తొలగించారు. గతంలో అధికారులు హద్దులు నిర్ణయించినా లెక్కచేయకుండా ఆక్రమణకు పాల్పడిన సదరు వ్యక్తిపై చట్టపరమైన చర్యలు చేపట్టనున్నారు.
ఎవరైనా ప్రభుత్వ లేదా దేవస్థాన భూములను ఆక్రమించినా, ప్రజాప్రతినిధుల పేర్లను దుర్వినియోగం చేస్తూ ఇలాంటి అక్రమాలకు పాల్పడినా సహించేది లేదని, వారిపై కఠినమైన శాఖాపరమైన మరియు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆలయ కార్యనిర్వహణాధికారి హెచ్చరించారు. అదేవిధంగా





స్ధానిక యస్.ఐ ఇచ్చిన పిర్యాదు పై వెంటనే స్పందించి కానిస్టేబులను పంపించి పెన్సింగ్ తొలగించుటలో సహకరించారు.

# విద్యార్థులకు నైతిక విలువలు పై అవగాహన



పామూరు, జనవరి 24, క్రైం కౌంటర్ పామూరు మండలంలోని చిలంకూరు మరియూ వీరభద్రపురం ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నైతిక విలువలపై పామూరు మానవ సంస్థ వారు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే మానవత్వపు లక్షణాలు అలవర్చుకోవాలని తెలిపిరితల్లిదండ్రులు, గురువులు, పెద్దల పట్ల గౌరవం తో మెలగాలని పేదలు, వృద్ధులు, దివ్యాంగులకు అవసరమయిన సహాయం చేయాలని సూచించారుమానవసేవే మాధవసేవ అనే సూక్తిని ఆచరించాలని తెలిపారు.అన్ని జీవులపట్ల ప్రేమ దయ జాలి కలిగి ఉండాలని తెలిపిరి పర్యావరణ పరిరక్షణ పై కూడా అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమం లో పామూరు మానవత సంస్థ అధ్యక్షులు వెండిదండి వెంకటేశ్వర రెడ్డి ,కార్యదర్శి తూదేడ్డి వెంకటేశ్వర రావు ,కన్వీనర్ తోట రమేష్ ,విద్యా కార్యదర్శి సేగు కృష్ణయ్య ,పూర్వ అధ్యక్షులు పోలక తిరుపతి రెడ్డి, వెండబలివి ముసలయ్య,ప్రధానోపాధ్యాయులు సి హెచ్.వెంకటేశ్వర్లు, బి సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయం రథసప్తమి సందర్భంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన మార్కాపురం జిల్లా ఇన్?చార్జి ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్.










క్రైమ్ కౌంటర్ న్యూస్.... మార్కాపురం జిల్లా..... మార్కాపురం పట్టణంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవాలయాన్ని శనివారం జిల్లా ఎస్పీ గారు సందర్శించారు. మహోత్సవాల్లో భాగంగా రథసప్తమి సందర్భంగా చేపట్టిన భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా దేవాలయ పరిసరాలు, ప్రవేశ మార్గాలు, రథం వద్ద ఏర్పాటు చేసిన భద్రతా చర్యలు, బందోబస్తు మరియు ట్రాఫిక్ నియంత్రణ ఏర్పాట్లను సమీక్షించారు. పోలీస్ అధికారులతో పాటు ఆలయ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేశారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా బందోబస్తు ఏర్పాట్లు చేయాలని, వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా ప్రణాళికాబద్ధంగా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులను ఆదేశించారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి రథోత్సవానికి ఇతర రాష్ట్రాలు, జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు రానున్న నేపథ్యంలో సుమారు 350 మంది పోలీస్ సిబ్బందితో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అదనంగా ప్రత్యేక రెస్పాన్స్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, వీటిలో పోలీసులు, ఫైర్ ఇంజన్, అంబులెన్స్ సిబ్బంది ఉంటారని తెలిపారు.ట్రాఫిక్?కు ఎలాంటి ఆటంకాలు కలగకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని, బయటి ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాలు కల్పించామని చెప్పారు. భక్తులు పోలీస్ వారికి సహకరించి, వారి సూచనలను పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.
అనంతరం రథసప్తమి సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ గారు పోలీస్ అధికారులతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రథోత్సవం సమయంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే నేపథ్యంలో దేవాలయ పరిసరాలు, రథం వద్ద, ప్రధాన రహదారులు మరియు ప్రవేశ--నిష్క్రమణ మార్గాల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించాలని, బయటి ప్రాంతాల నుంచి వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులపై ప్రత్యేక నిఘా ఉంచాలని సూచించారు. అదనంగా ప్రత్యేక రెస్పాన్స్ టీమ్స్?ను సిద్ధంగా ఉంచి, అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. సిబ్బంది విధుల్లో అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు.
ఈ కార్యక్రమంలో మార్కాపురం డీఎస్పీ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, మార్కాపురం సీఐ సుబ్బారావు, వైపాలెం సీఐ అజయ్ కుమార్, కనిగిరి సీఐ శ్రీనివాసులు, కంభం సీఐ మల్లికార్జునరావు, గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్, త్రిపురాంతకం సీఐ అస్సాం, ఆర్?ఐ సీతారామిరెడ్డి, ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు...

# ప్రశాంతయుతముగా డిగ్రీ పరీక్షలు

పామూరు, జనవరి 24, క్రైం కౌంటర్ స్థానిక పామూరు పట్టణంలోని అక్షర డిగ్రీ కళాశాలలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీ పరిధిలోని డిగ్రీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతతంగా జరుగుతున్నాయని చీఫ్ సూపరిండెంట్ కదిరి బాబు రంగారావు, పరిశీలకులు వి క్రాంతి లు తెలిపారు. శనివారం జరిగిన ఏ ఐ ఫండమెంటల్ సెమిస్టర్ జరుగు పరీక్షలో మొత్తం 194 మందికి గాను 172 మంది హజరైనట్లు 22 మంది గైర్హాజరు అయినట్లు వారు తెలిపారు.



# ఐవిఎఫ్ టీం కు మాజీ మంత్రి శిద్దా ఆశీస్సులు



ఒంగోలు, క్రైశీకౌంటర్ ప్రతినిధి, ప్రకాశం జిల్లా కందుకూరులో ఐ వి ఎఫ్ రాష్ట్ర,జిల్లా పదవులు పొందిన వారికి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు ఆశీస్సులను అందజేశారు. ఒంగోలు వైశ్య భవన్ లో ఐ వి ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా డా" చక్కా వెంకట కేశవరావు, ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా మురారిశెట్టి సుధీర్ కుమార్, కార్యవర్గ సభ్యులుగా గుర్రం చిన్న అల్లూరయ్య ఐవిఎఫ్ రాష్ట్ర కోఆర్డినేటర్ పల్లపోతు వెంకటేశ్వరరావు, ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బొగ్గవరపు సుబ్బారావు చేతుల మీదగా నియామక పత్రాలు అందుకున్న అనంతరం మాజీ మంత్రి శిద్దా రాఘవరావునుమర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన సభ్యులకు శుభాశీస్సులను అందజేశారు.

# దివ్యాంగులకు అన్ని విధాలుగా అండగా ఉంటా!కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



కావలి కంచర్ల మల్లికార్జున రావు క్రైం కౌంటర్ ప్రతినిధి,**అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని** కావలి పట్టణం ముసునూరులో దివ్యాంగుల నాయకులు మండవ వెంకట్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు కావ్య కృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆయన కు దివ్యాంగుల నాయకుడు మండవ వెంకట్రావు, అనుచరులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన దివ్యాంగులకు ఆయన చేతుల మీదుగా అవార్డులను అందజేశారు.ముసునూరులోని దివ్యాంగుల కాలనీ అభివృద్ధికి అభివృద్ధికి అన్ని విధాలుగా అండగా ఉంటామని దివ్యాంగుల భవనకి హామీ ఇచ్చారు. దివ్యాంగుల సమస్యలను ముందుండి పరిష్కరించేందుకు మండవ వెంకట్రావు లాంటి నాయకుడు ఉండటం మీ అదృష్టమనీ తెలిపారు.దివ్యాంగుల సాధికారతకు ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

# ఉజ్వల భవిష్యత్తు బాలిక సాధికారత





క్రైమ్ కౌంటర్ న్యూస్...మార్కాపూర్ జిల్లా....జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా అర్ధవీడు మండల కేంద్రమైన అర్ధవీడు జి.హెచ్.ఎస్ హైస్కూల్ లో సూపర్వైజర్ డి. రమీజాబీ ఆధ్వర్యంలో నేషనల్ గర్ల్స్ డే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి ఎంఈఓ 1 సుజాత హాజరై మాట్లాడుతూ నేషనల్ బాలికల దినోత్సవం ముఖ్య ఉద్దేశం ఉజ్వల భవిష్యత్తు బాలిక సాధికారత మీద చెప్పడం జరిగింది.బాలిక సాధికారత సాధించాలంటే కేవలం చదివించడం మాత్రమే కాదు సమాజంలో అబ్బాయిలతో సమానంగా గౌరవం ఇవ్వడం. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకునేలా ప్రోత్సహించడం, బాలికలను చదివిస్తే ఒక తరానికే కాకుండా ఒక జాతికి బంగారు భవిష్యత్తు ఇచ్చిన వారవుతాము, 2026 జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా ఆడపిల్లల రక్షణ, మరియు విద్య కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులు అవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్ధవీడు మండలం విద్యాశాఖాధికారి ఎంఈఓ -1- సుజాత, అంగన్వాడి కార్యకర్తలు, విద్యార్థినీలు, పాల్గొన్నారు.....

# మాలకొండ స్వామి ఆదాయము రూ9,03,834

వలేటివారిపాలెంక్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి మండలంలోని మాలకొండలో గ్రామంలో కొలువు తీరి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మి నరసింహ స్వామి ఆలయముకు పలు రకాల గా 9,03,834 భక్తుల నుంచి కానుకల రూపంలో శనివారం ఆదాయము వచ్చిందని ఆలయ డిసి చంద్రశేఖర్ తెలిపారు.

## బొట్లగూడూరు ఘటనకు ఖండన

**రజక బాధితుడు మహర్షికి రజక సంఘ నేతల పరామర్శ**

**పామూరు ఎస్సై కి వినతి పత్రం సమర్పించిన నేతలు**

**దోషులను కఠినంగా శిక్షించాలి – కందుకూరు, కనిగిరి రజక సంఘం నేతలు**



**క్రైం కౌంటర్ ప్రతినిధి కంచర్ల మల్లికార్జున రావు నియోజకవర్గ ఇన్చార్జి కందుకూరు:**పామూరు మండలం లోని బోట్లగూడూరు గ్రామంలో చీమలదిన్నే మహర్షి అనే రజకుడుపై ఇటీవల జరిగిన అమానుష సంఘటనను కందుకూరు, కనిగిరి రజక సంఘ నేతలు తీవ్రంగా ఖండించారు. శుక్రవారం రాత్రి నేతలు బాధితుడు స్వగ్రామమైన పి సి పల్లె మండలం గుంటుపల్లి వెళ్ళి మహర్షినీ పరామర్శించారు. భరోసా కల్పించారు. అనంతరం పామూరు వెళ్లి ఎస్ఐ కి బాధితులకు రక్షణ కల్పించాలని వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కందుకూరు నాయకుడు బీమవరపు బుచ్చయ్య మాట్లాడుతూ పొట్టకూటి కోసం ఆటో నడుపుకుంటూ జరిగిన చిన్న పొరపాటుకు చట్టాన్ని చేతిలోకి తీసుకొని బొట్లగూడూరు,నడిబొడ్డున బట్టలు ఊడదీసి,,, కరెంటు స్తంభానికి కట్టివేసిన కుల దురహంకారులు,, సమాజ కంఠకులు, బలిసి కొట్టుకుంటున్న మూర్ఖపు పెత్తందారులను కఠినంగా శిక్షించాలని ఆ సంఘం నాయకులు భీమవరం బుచ్చయ్యతో పాటు పలువురు పేర్కొన్నారు. దుండగులు అహాన్ని చూపించుకుంటూ పొరపాటు అని కూడా గ్రహించకుండా కులం పేరుతో దూషిస్తూ అమానుషంగా కాళ్లతో,కర్రలతో, చెప్పులతో,మందు సీసాలతో కొట్టడాన్ని తీవ్రంగా ఖండించారు,చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకున్న దోషులను వెంటనే అరెస్టు చేయాలని, బాధితుకి బాధితునికి న్యాయం చేయాలని కందుకూరు రజక సంఘం నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు ఈ కార్యక్రమంలో రజక సంఘాల నేతలు కళ్ళగుంట మోహన్ రావు, కోవూరు మాలకొండయ్య, యలమందయ్యా, చిట్యాల శ్రీనివాసరావు, కె రమణయ్య,కొచ్చర్ల మాలకొండయ్య, అర్ వెంకటేశ్వర్లు, ఆంజనేయులు చీమలదిన్ని మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మీనిగ నరసింహారావు(పి ఈ టి) సన్మానం



**పామూరు, జనవరి 24, క్రైం కౌంటర్** పామూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు శనివారం వగ్గంపల్లి ఉన్నత పాఠశాల నందు పి ఈ టీ గా పనిచేస్తున్న మీనిగ. నరసింహారావు ను ఎంఈఓ కోటిరెడ్డి , ఉపాధ్యాయులు ఘనంగా సన్మానం చేసినారు. ఈ నెల 19వ తేదీ నుండి 23 వ తేదీ వరకు గన్నవరంలో జాతీయ బాలికల ఖాబడ్డీ పోటీ లకు రెఫరీ గా వెళ్లి విజయవంతగా పోటీ లను నిర్వహించడం జరిగింది. అందుకు మండలలోని ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమం లో మెడ బలిమి ముసలయ్య , టి రమేష్, టి భాస్కర్ , టి వెంకటేశ్వరరావు ,ఏం రామారావు , జె శ్రీనివాసులు , శ్రీనివాసులురెడ్డి, ఓంకార్ ,ఏం వెంకటేశ్వర్లు , కె నాగేశ్వరావు, లక్ష్మీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు బ్యారెన్ దగ్ధం రూ 2 లక్షల ఆస్తి నష్టం



**లింగసముద్రం క్రైం కౌంటర్ ప్రతినిధి**, మండలంలోని మాలకొండ రాయినిపాలెం గ్రామంలో శనివారం రాత్రి 8 గంటల ప్రాంతంలో పొగాకు బ్యారెన్ దగ్ధమైన సంఘటన జరిగింది, గ్రామానికి చెందిన గోళ్ళ మల్లికార్జున పొగాకు బ్యారెన్ కాల్పు దశలో ఉండగా అల్లిన కర్ర జారి గొట్టాలపై పడడంతో ఈ ఘటన జరిగినట్లు రైతు తెలిపారు. దీంతో బేరన్ లోని పొగాకు కర్రలు గొట్టాలు రేకులు పూర్తిగా కాలిపోయాయని రెండు లక్షలకు పైగా ఆస్తి నష్టం జరిగిందని పొగాకు బోర్డు వారు ఆదుకోవాలని కోరారు.

## పరిటాల రవి వర్ధంతి ఘన నివాళులు అర్పించిన టిడిపి శ్రేణులు





**పామూరు, జనవరి 24, క్రైం కౌంటర్** పామూరు మండలం కంబాలదిన్నె గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు మన్నం రమణయ్య ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు స్వర్గీయ పరిటాల రవి వర్ధంతి వేడుకలను జరిపారు. ఈ సందర్భంగా కంబాలదిన్నె గ్రామములోని ఆయన విగ్రహం దగ్గర నివాళులు పామూరు మండల టిడిపి అధ్యక్షులు బొల్లా నరసింహారావు, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసుమల్లి ప్రభాకర్ ,మోపాడు రిజర్వాయర్ ఛైర్మన్ చుంచు కొండయ్య, కంబాలదిన్నెగ్రామ పార్టీ అధ్యక్షులు మన్నం రమణయ్య ,పామూరు మండల కస్టర్ కో కన్వీనర్ గోళ్ల వీరబాబు, పామూరు పట్టణ ఉపాధ్యక్షులు కోటిరెడ్డి, సనమూరి వెంకటేశ్వర్లు, ఏలూరి నరసింహారావు, రాయవరపు శ్రీకాంత,గోళ్ల కొండయ్య, వర్దినేనివెంకటేశ్వర్లు, యాదాలచెన్నకేశవులు ,మల్లెల శ్రీనివాసులు, కొమ్మలపాటి రామయ్య, చుంచు మాల కొండయ్య, గోళ్ళ ప్రసాదు ,ఉమ్మడి పద్మతదితరులు పాల్గొని పరిటాల రవి కి నివాళులు అర్పించారు.

## రుణాలు విధి విధానాలను తెలుసుకోవాలి





**,వలేటివారిపాలెం క్రైం కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి** ప్రభాత వార్త,ఈ–నారి సిఆర్పి లకు శిక్షణ పొదుపు సంఘాల నిర్వహణపై అవగాహన పెంచుకోవాలని ఏపీఎం ఎం శ్రీనివాసరావు ఈనారి సిఆర్పి లకు సూచించారు. స్థానిక వెలుగు కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పొదుపు సంఘ నాయకురాలకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొదుపు సంఘాల నిర్వహణ ప్రతి లావాదేవీని ఆన్లైన్లో నమోదు చేయాలన్నారు .మన డబ్బులు మన లెక్కలు యాప్ ను అవగాహన పెంచుకోవాలని సూచించారు. బ్యాంకులింకేజీ, శ్రీనిధి, సిఐఎఫ్, ఉన్నతి రుణాలు తీసుకొని వాళ్ళ యొక్క జీవనోపాదులు పెంచుకునే విధంగా కృషి చేయాలన్నారు అయితే తీసుకున్నా రుణాలను తిరిగి సకాలంలో ఎంత చెల్లించింది ఇంకా ఎంత చెల్లించాలి అనేటువంటిది విధానాలు తెలుసుకునేందుకు ప్రతి నెల సక్రమంగా సమావేశాలు పుస్తకాల నిర్వహణ ఆన్లైన్లో జరిగేటట్టుగా చేయడానికి ప్రభుత్వం కొత్తగా ఈనారి సిఆర్పి వ్యవస్థ తీసుకురావడం జరిగింది అని తెలిపారు వీరి ద్వారా మన డబ్బులు మన లెక్కలు అనేటువంటి కొత్త యాప్ తీసుకురావడం జరిగింది దీని ద్వారా వాళ్ళకి ఎప్పటికప్పుడు పూర్తి సమాచారం అందిటట్లుగా తెలియజేయడం జరుగుతుంది దీనివల్ల ఎటువంటి అవుతవకలకు పాల్పడకుండా పారదర్శకంగా జరుగుతుంది దీనికి సంబంధించి ఏ విధంగా చేయాలనేటువంటిది ఈ నారి సిఆర్పి లకు మండలంలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ శిక్షణకు స్థానిక ఏపిఎం శ్రీనివాసరావు, సీసీలు వివోఏలు ఈనారి సిఆర్పిలు పాల్గొన్నారు.

## ఉన్నం లక్ష్మీ నరసింహం భౌతికకాయానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి



**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధిపోకూరిమాల్యాద్రి**,మండలం లోని పోకూరు గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు ఉన్నం లక్ష్మీనరసింహం అనారోగ్యంతో మృతి చెందారు. ఎం ఎల్ ఏ ఇంటూరి నాగేశ్వర రావు పోకూరులోని ఆయన స్వగృహంలో లక్ష్మీనరసింహం భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు.కుమారులు వీరాస్వామి, శరత్ లను పరామర్శించారు. మాజీలు ఎమ్మెల్యే మానుగుంట మహీధర రెడ్డి పోతుల రామారావు సోదరుడు పోతు ల ప్రసాదు, ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉప్పుటూరి శ్రీనివాసరావు, ఘట్టమనేని లక్ష్మీనరసింహం, సోమినేని తిరుమల, గురజాల బెంజిమెన్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఎదుగుదల మార్పు లను తెలియజేయాలి




**వలేటివారిపాలెం క్రైశీ కౌంటర్ ప్రతినిధి పోకూరి మాల్యాద్రి** మండలంలోని టు సెక్టార్ పోలినేనిపాలెం అంగన్వాడి సెంటర్ లోసిడిపిఓ కే ఉషారాణి సూచనల మేరకు అంగన్వాడి వర్కర్ కృష్ణకుమారి అధ్యక్షతన ఈసీసీఈ డే శనివారం జరిగిశీది. ఈ కార్యక్రమానికి సూపర్వైజర్స్ సునీత హాజరయ్యారు ఈ కార్యక్రమంలో గ్రామంలోని బెనిఫిషరీ ఉన్న తల్లిదండ్రులకు మూడు సంవత్సరముల లోపల పిల్లల తల్లిదండ్రులకు నవ చేతన పిల్లల ఎదుగుదల లో జరిగే మార్పుల గురించి సూపర్వైజర్ సునీత వివరించారు. ప్రీస్కూల్ పిల్లలకి ఆదర్శిలా సిలబస్ ప్రకారం పి పి 1,, పిపి2 బుక్స్ గురించి ఆటపాటల ద్వారా నేర్పించే సమగ్ర అభివృద్ధి గురించి అవగాహన కల్పించారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా ఆడపిల్ల జన్మించిన వారి ఇంటీలోఒక మొక్కను నాటారు.ఈ కార్యక్రమశీ లోఅంగన్వాడి వర్కర్స్ కృష్ణకుమారి అరుణ అంగన్వాడి హెల్పర్ మల్లేశ్వరి గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ రథం ను ప్రారంభించిన.. ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి

**పామూరు, జనవరి 24, క్రైం కౌంటర్** పామూరు మండలంలోని పంచాయతీ కార్యాలయం నందు "స్వచ్ఛ భారత్–స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు,నియోజకవర్గ శాసనసభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చేతులమీదుగా, "స్వచ్ఛ రథం" ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పామూరు మండల టిడిపి అధ్యక్షుడు బొల్లా నరసింహరావు, పామూరు మండల టిడిపి మాజీ అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు, సర్పంచ్ అల్లూరి రాగమ్మ, ఉపసర్పంచ్ యాదాల సాయికిరణ్, ఏం సి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు అమీర్ బాబు, ఉపాధ్యక్షుడు ఇర్రి కోటిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఉప్పలపాటి హరిబాబు, మాజీ సింగల్ విండో చైర్మన్ బైరెడ్డి జయరామిరెడ్డి, ఎంపీటీసీ ఆకుపాటి వెంకటేష్, మెంటా నరసింహారావు,ఇన్నిమెర్ల గ్రామ కమిటీ అధ్యక్షుడు నల్లబోతుల వెంకటేశ్వర్లు, పామూరు మండల ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ గౌస్, ఓగురి ఏడుకొండలు, పిడుగు శ్రీనివాసులు, నీరుకట్టు రసూల్, మద్దిశెట్టి రమాదేవి, ఇర్రి శ్రీనివాసులు రెడ్డి, మండ్ల మల్లికార్జున, మొబీనా మౌలాలి, తోట రవికుమార్, ఆర్ఆర్ రఫీ, కొండా నరసింహులు, బిజెపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, డైరెక్టర్ ఎలమందల రహీముల్లా, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





Printed at Sunday printing press 3_4297 Saraswati complex SVN colony. guntur.ap 522006. Published by Katikala Vara Prasad. at H.No. 1-94, Nekunampuram, Pokur, Prakasam, Andhra Pradesh - 523113. Editor. Katikala Vara Prasad. RNI- 2015/62250, Reg No: APTEL/25/A2843. Ph:9849707349 email:kvp6858@gmail.com